# సంబంధం మంచిదే

-కె. రామలక్ష్మి

"అబ్బాయి చాలా బుద్ధిమంతుడు. మంచి సంస్కారం వున్న కుటుంబంలో వాడు. మీరింక ఆలోచించక్కరలేదు రావుగారూ. అమ్మాయికి అన్ని విధాలా తగిన వరుడని నేను గ్యారంటీ యిస్తున్నాను కదా'' తన భుజాల మీది నుంచి జారిపోతూన్న శాలువని సద్దుకుంటూ కాస్త ఆశగా రావుగారి ముఖంలోకి చూశాడు సుబ్బరామశాస్త్రి. శాస్త్రి బాగా పాండిత్యం వున్నవాడే కాదు - మంచి మాటకారి కూడా. దేశంతో అంతగా పరిచయం వుంచుకోని ఫారిన్ తల్లితండ్రుల పాలిటి సాక్షాత్తూ - దేవుడే. ఎన్నో సంబంధాలు ఎందరికో కుదిర్చిన అనుభవం మీద రావుగారికి ధైర్యంగా ఈ సంబంధం గురించి చెప్పాడు. అతగాడికీ మనస్సులో ఎక్కడో కాస్త బెరుకు. ఇదివరకెన్నడూ లేనిది ఓ చిన్న పురుగు దొలుస్తున్న ఫీలింగ్.

"ఏమిటి శాస్త్రీ... చెప్పాగా... అమ్మాయి - అక్కడ మంచి ఉద్యోగంలో వుంది. రెండుచేతులా సంపాదిస్తోంది. సుఖ సౌకర్యాలకేం లోటు లేదు. మాకు కావలసినది - బాగా చదువుకుని మాతో కలిసిపోగలిగిన అబ్బాయి. ఆ కుటుంబం ఆస్తిపాస్తులతో మనకి పట్టింపు లేదు. చదువు గురించే నయ్యా." కాస్త నసిగారు రావుగారు.

శాస్త్రికీ అదేబాధ పీకుతూంది. కాని వృత్తి ధర్మం - అటువేపూ ఇటువేపూ కూడా సంబంధాలు చూడడం. మరీ ఇబ్బంది పెట్టకుండా ఒప్పించడం. ఆ నేర్పరితనానికి కొదవలేదు. 'అయ్యా మీరా బెంగ వదలండి. ఎం. ఏ. అయింది. ఎం.ఫిల్ చేస్తున్నాడు. వాళ్ళ నాన్నగారికి ఇతన్నె లాగేనా విదేశాలు పంపించాలని గొప్ప కోరికగా వుందనుకోండి.

"నిజమే. ఒకణ్ణి పంపిస్తే - వరసపెట్టి అందరికీ ఏదోలా దారి చూడాలని - వాళ్ళు అనుకుంటారు శాస్త్రీ. కాని ఒక కష్టం ఆలోచించరు. ఎంత పౌరసత్వం ఉన్న పిల్లకేనా మొగుణ్ణి ఆఘమేఘాల మీద తీసుకువెళ్ళకలదేమో గాని అతని తాలూకు వారిని తాడు కట్టి లాగడానికి కాస్త టైము పడుతుందయ్యా! ఈ విషయం తెలుసుకోరు. పిల్లని ఆడిపోసుకోవడం మొదలు పెడతారు" కాస్త విసుగ్గా అన్నారు రావుగారు.


శాస్త్రి కాస్త నవ్వి "మీకా బెంగ వద్దు రావుగారూ. అబ్బాయి తమ్ముడింకా కాలేజీ చదువుకే రాలేదు. చెల్లెలింకా హైస్కూలు దాటలేదు. మీరుట్టినే ఊహించుకొని హైరాన పడిపోతున్నారని పిస్తూంది."

"మా బెంగ నీకు అర్థం కాదయ్యా. అమ్మాయి స్నేహితురాలికి పెళ్ళయింది. చెప్పుకొందుకి డాక్టర్. ఎంతో ఖర్చుపెట్టి పెళ్ళి చేశారయ్యా. అక్కడికి రాడానికే మొహమాటపడ్డాడు. తీరా వచ్చాక... ఇహ చెప్పలేను ఆ అమ్మాయి పడ్డ యిబ్బంది." తల అడ్డంగా ఊపేస్తూ విసుగ్గా అన్నారు రావుగారు. శాస్త్రి ముఖం కాస్త చిన్నబోయింది. "ఇదేమిటి ఓ డాక్టర్ని తీసికెళ్ళి - యిలా కకావికలై పోయారంటాడేమిటి?" మనస్సులోనే ప్రశ్నించుకున్నాడు.

"అక్కడ ప్రాక్టీసు చేయడానికి పరీక్షలు పాసవ్వాలి. దానికి బాగా చదవాలి. మన యీ లుకలుకలు అక్కడ పనిచెయ్యవు తెలుసా. ఎవరి బుర్ర వారిదే ఎవరి పరీక్ష వాళ్ళే రాయాలి!" వెటకారంగా నవ్వారు రావుగారు. బహుశా దేశంలో దిగాక ప్రభుత్వ పరీక్షలే ఒకరి బదులు ఒకరు రాసేస్తున్నారని వార్తలు చదివారో ఏమిటో.

"అన్నన్న! అంత మాట అనేయకండి. ఏ కక్కుర్తి వాడో గడ్డి కరిస్తే... అందర్నీ అంటే ఎలా రావుగారూ. మన దేశంలో - విజ్ఞాన ఖనులు మేధా సంపన్నులకు కొదవలేదండీ" రావుగారిని నమ్మించడానికి చూస్తూ ఓ బొంబాయి కుర్రాడు కె.బి.సి.లో కోటీశ్వరుడైన విధం తెలియచెప్పారు.

"ఇలాంటి గేమ్‌షోలు మా దేశంలో




పుట్టినవేనయ్యా సినిమా మోజుతో – వెళ్ళి కూర్చునేవి కావు. ఇంతకీ ఆ కుర్ర డాక్టరు గురించి చెప్పనీ. అది చూశాక మా శారద మరీ షరతులు బిగించింది. పెళ్ళికీ పెళ్ళి కొడుక్కీ కూడా. విను. నాలుగు సార్లయ్యా. నాల్గు సార్లు రాసినా వాడు పరీక్ష పాసవలేదు. సరికదా – ఉడుక్కుని పిల్లని వేధించుకు తిండం మొదలుపెట్టాడు. పిచ్చి వెధవ కాకపోతే – 'పెళ్ళాం ఎందుకు? నోటికి రుచిగా వండిపెట్టడానికి కాకపోతే. పెళ్ళాం ఎందుకు – సంసార సుఖం నిరాఘాటంగా అందించకపోతే – ఓ పిల్లో పాపో పుడితే కదా పెళ్ళి నాలుగు కాలాలు నిలబడేది!' అంటూ నసపెట్టడంతో వూరుకోక – తిక్కరేగిందంటే తన్నగలను జాగ్రత్త అంటూ హెచ్చరించాడట. "అయ్యో అంత మూర్ఖుడు డాక్టరెలా అయ్యాడు రావుగారూ, వాళ్ళు మోసపోయి వుంటారు. ఏ దొంగ డాక్టరో అయివుంటాడు" అన్నాడు శాస్త్రి చాలా గంభీరంగా.

"అంత దొంగ డాక్టరయితే – నోరు మూసుకు పడి వుండాలి కదయ్యా. "నేను ఇల్లూ వాకిలీ చూసుకొంటాను చదువుకోను అని చెప్పేస్తే పోయేదానికీ – పొగరు దేనికి?" కసిగా అడిగారు రావుగారు.

"మగాడు కదండీ! అలవాటు" నసిగాడు శాస్త్రి.

"మగా ఆడా ఏమిటయ్యా – మర్యాదా మంచి కావాలి. డిగ్రీ పెట్టుకునీ – దాని వల్ల – ఏ ప్రయోజనం లేకపోతే – ఆ దొంగ క్లినిక్ ఒకటి పెట్టించే అత్తారి కోసం చూసుకొని వుండచ్చు కదా... చెప్పు. ఇదేమేనా బాగుందా." నిల దీస్తున్నట్టుగా అడిగారు రావుగారు.

శాస్త్రి క్షణం సేపు మౌనం వహించాడు. రావుగారి యక్ష ప్రశ్నలు – తలతిరిగి పోయిం దతనికి. దుర్వాసనలాగా సువాసనలు త్వరగా వ్యాపించవన్న సత్యం ఏదో – ఆయనకి చెప్పాలని శాస్త్రిగారి ప్రయత్నం. "నేనూ విన్నానండీ మన చార్మినార్ ప్రాంతంలో ఏ డిగ్రీ కావలిస్తే అది కారుచౌకలో కొనుక్కోవచ్చునని. కాని... అది

దొంగ వ్యాపారంలాగే అందరూ చెయ్యరు రావుగారు. శుద్ధ మొండి ఘటాలు, అస్సలు దేనికీ భయపడని వాళ్ళు చేసే పనులు. 'ముందుకానీ, తరువాత ఏమైనా అప్పుడు చూసుకోవచ్చనే దొంగ వెధవలండీ. వాళ్ళని మనం పట్టించుకోవడం. కాలయాపనేగాని కానీ లాభం వుండదు. అందరూ అంతే అనుకుంటే గొప్ప చిక్కొచ్చి పడుతుంది రావుగారూ. ఎక్కడో ఒకచోట సర్దుకుపోక తప్పదండీ. అందుకేగా మనవాళ్ళు జాతకాలు కలవడాలే కాదు అటేడు తరాలు యిటేడు తరాలు చూడాలని అన్నారు" ఆగాడు.

"అంటే అమ్మాయిని చూడాలి. అంతేనా. అబ్బాయికివేం పట్టవా! అబ్బాయి ఏ మేనత్తో పిచ్చిదనుకో 'ఆ పోలిక అబ్బాయికి రాదనేం గ్యారంటీ?" నవ్వేశారు రావుగారు. "శాస్త్రీ నీ మాటలు నాకు అర్థం అవుతున్నాయి కాని నా బెంగ నాదయ్యా. ఈ బెంగ నాదొక్కడిదే కాదు. అక్కడ చాలామంది తల్లిదండ్రులది. అక్కడి వాళ్ళయితే హాయిగా విడిపోతారు పడకపోతే. ఇక్కడ? అదో పెద్ద గొడవై కూర్చుంటుందయ్యా. ఇక్కడి చాదస్తాలన్నీ అక్కడికి తెచ్చి - కట్టుకున్న దానికి శాంతి లేకుండా చేస్తూంటేనే భయంగా వుంది. ఇంకో వారంలో అమ్మాయి, తల్లి ఎలాగా వస్తున్నారు.. ఈలోగా యింకొన్ని సంబంధాలు చూసి వుంచు'' అన్నారు. ఆయనకి అంత ఉత్సాహంగా లేదు. " ఏమిటీ గోల? ఎందుకీ తాపత్రయం? అక్కడ పుట్టి అక్కడ పెరిగి చదువుకుని సంపాదించే పిల్లకిలా వెతికి కట్టపెట్టడం ధర్మమా? ఆయన తలలో దీపం చుట్టూ యీసెళ్ళ లాగా తిరుగుతున్నాయి ఆలోచనలు. అంతులేని ఆలోచనలు. 'రావుగారు, ఏమిటి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. అబ్బాయి డిగ్రీ కాగితాలు పట్టుకు వస్తాడు. ఇక్కడ మీకు మిత్రులున్నారు - చూపించండి." అన్నాడు నెమ్మదిగా.

"ఇదేం జాతకంటయ్యా చూపించడానికి!" నవ్వేశారు శాస్త్రి అమాయకత్వం చూసి." చూద్దాంలే - నీకీ సంబంధం అన్ని విధాలా తగినదనిపిస్తోంది కనుక ముందు అదే చూద్దాం లేవయ్యా. ఈ హోటల్ గది నుంచి కాస్సేపు బయటపడతాను. వూపిరాడడంలేదు!" అంటూ లేచారు రావుగారు.

"అలా సాయిబాబా గుడిదాకా వెడదాం వస్తారా?" అడిగాడు శాస్త్రి.

ఒక్క చూపు చూసి "నేనలా తిరిగివస్తాను. మీరు నాకు నాల్గు రోజుల తరువాత కనిపించండి శాస్త్రిగారూ... ఏమిటో... అంతా భయం భయంగా వుంది." అన్నారు తనలోతాను - సగం స్వగతంగా.

★★★

వారం గడవనే గడిచింది. శారద - తల్లితో పాటు దిగింది. ప్లేను దిగి నడిచి వస్తున్న కూతురి కేసి చూస్తూ ఈ బంగారు తల్లికి ఎలా వెతకగలను జోడీ? అనుకున్నారు.

"డాడీ. ఏమిటీ అంత ఆలోచనా?" తండ్రి చేయి తన చేతిలోకి లాక్కుంటూ - నవ్వుతూ అడిగింది - శారద.

"కొంపతీసి అమ్మ అంటూందిలే - ఆడపిల్ల అంటే తల్లితండ్రులకి గుండెల మీద కుంపటి అనుకుంటారు... అలా ఫీలైపోయారా! పెళ్ళి కొడుకుని కనిపెట్టేశారా!" గలగల నవ్వింది. "శారద అంటున్నది నిజమేనండీ. ఎందుకలా దిగులుగా వున్నారు? ఏమైంది? ఫుడ్ పడలేదా? వాతావరణం పడలేదా? భార్య అడుగుతూంటే ఆమె ముఖంలోకి చాలా బ్లాంక్‌గా చూశారు రావుగారు.

'ఏమైందండీ ఎందుకలా వున్నారు?' కాస్త గాబరా పడుతూ అడుగుతున్న భార్యతో "ఏంలేదు లక్ష్మీ. మన శారదకి ఇక్కడ పెళ్ళికొడుకుని వెతకడం అన్నది గడ్డివాములో సూది కోసం వెతకడం లాగా అవుతుందేమోననిపిస్తూంది." అంటూ బయటికి నడిచారు.

అంతా కారు ఎక్కి కూర్చున్నాక "శాస్త్రిగారు వచ్చి కలిశారా? ఒకటి కాకపోతే మరొకటి. మనకి తగినవాడు దొరక్కపోడు." ధైర్యంగా అన్నారామె.

ముందు సీటులో కూర్చున్న రావుగారు నవ్వి "వాళ్ళకి మనం దొరుకుతాం సరే - మనకి - దొరకరు - అదీ సంగతి".

ఏమిటి డాడీ మీరు బొత్తిగా రిడిల్సులో మాట్లాడుతున్నారు?" అంది శారద.

"నిజం శారదా. ఇదంతా గొప్ప రిడిల్‌గానే

తోస్తుంది. చూస్తావుగా" నెమ్మదిగా అన్నారు.

రావుగారి కుటుంబం హోటల్‌రూం తాళం తీసుకొని వెళ్ళబోతూంటే నాలుగు మెసేజ్ స్లిప్స్ ఇచ్చాడు చేతికి. ఇద్దరు ఫోను చేశారు సార్ కాని నంబర్ యివ్వలేదు! అని చెప్పాడు, రిసెప్షన్‌లో.

గది తాళం తీస్తూంటే ఫోను మోగడం వినిపిస్తుంది. 'అదిగో చూశారా. అడుగెట్టబోతూంటే - గంట మ్రోగింది. అంతా జయమండీ' అంది చాలా ఆనందంగా లక్ష్మి.

"మమ్మీ సిల్లీ. ఫోను మ్రోగడం - జేగంట మ్రోగడం కాదు! నీకీ భూమ్మీద అడుగుపెట్టగానే - సెంటిమెంట్స్ - ఓ స్ప్రింగ్‌లా లేస్తాయి!" అంటూ గదిలో ప్రవేశించి తండ్రి కంటె ముందు ఫోను ఎత్తింది శారద.

# ఎందుకమ్మా నాన్నకు నేనంటే ఇంత కోపం?

ఎందుకమ్మా నాన్నకు నేనంటే ఇంతకోపం?
ఎందుకమ్మా నాన్నకు నేనంటే ఇంతకోపం?
ఉప్పుమూట లాడునాడు- చెప్పినట్టు విన్నాడు
నుంచోమని నేనంటే- వంచిన తలఎత్తాడా
వీపు మీద నేనెక్కి గుర్రమాట ఆడుతూ-
చల్... చల్ అని నే కొడితే- సకిలిస్తూ పరిగెత్తిన
అప్పటి ఆ మంచి నాన్న ఎక్కడమ్మా కనపడడు? ఎందుకమ్మ

ఎందుకమ్మా కంటివి చెల్లికంటె ముందుగా
చెల్లెలు పుట్టాక నేను చెల్లని పైసా... నేను చెల్లని పైసా!
అది పుట్టిన మూడో నెల ఊయలలో దాన్ని చూసి
ప్రేమతో నే ముద్దు పెట్ట- ముట్టుకోక మొద్దా అని
కళ్లు ఎర్రజేశాడు- కసిరికొట్టి లాగాడు. ఎందుకమ్మ




బుడిబుడి అడుగులు తడబడి బొక్కబోర్ల అది పడితే
తప్పు నాది ఎట్లానే- అమ్మా నువ్ చెప్పవే!
పాలను కిందొలక బోసి- పకపక అది నవ్వుతుంటె
నేలనంత శుభ్రంగా నే తుడిచిన పాపానికి
పళ్లు రాలగొడతానని పైపైకి వచ్చాడే!
ఎందుకమ్మ నాన్నకు నేనంటే ఇంత కోపం.

ఉప్పుమూట లాడునాడు- చెప్పినట్టు విన్నాడు
నుంచోమని నేనంటే- వంచిన తలఎత్తాడా
వీపు మీద నేనెక్కి గుర్రమాట ఆడుతూ-
చల్... చల్ అని నే కొడితే- సకిలిస్తూ పరిగెత్తిన
అప్పటి ఆ మంచి నాన్న ఎక్కడమ్మా కనపడడు? ఎందుకమ్మ

-ఎం.సి. ఆంజనేయులు

అవతలి పక్క ఎవరో గాని ''అవునండీ వారిగదే. నేను వారి అమ్మాయిని - డాడీని పిలుస్తానుండండి" అంటూ 'డాడీ' కేక వేసింది శారద.

'ఎస్. రావు హియర్' అన్నారు. తరువాత తీరికగా ఫోను పక్క కుర్చీలో కూలబడి వినడం ప్రారంభించారు. "డాడీ తలూపుతున్నారు వీడియో ఫోను కాదు" అంది శారద.

'అలాగే నాలుగ్గంటలకి ఓ.కె.' అని పెట్టేశారు. తల కూడా వూపక్కరలేదు శారదా - అంతా అటుసైడు- వినడమే నా వంతు. లక్ష్మి - శాస్త్రి గారు అబ్బాయిని వెంట పెట్టుకుని సాయంత్రం నాలుగ్గంటలకి వస్తానని' చెప్పారు.

"ఇంకేం పని త్వరగా ప్రారంభం అయితే త్వరగా ముగింపుకి వస్తుంది. శారదా నా మాట వినాలి. నువ్వు చక్కగా చీరో..."

తల్లి నోరు ఓ చేత్తో మూస్తూ "నన్ను నాలాగా వుండనివ్వు. నీ మాట కాదనలేక - వచ్చాను. నాన్నని బాధపెట్టడం ఇష్టం లేక వచ్చాను. మరచిపోకు" హెచ్చరిస్తూ చేయి తీసేసింది.

"'నీ యిష్టం. మీ నాన్న ఇష్టం నాకేం! నేను మంచి పట్టుచీర కట్టుకుంటాను" అంటూ బెడ్‌రూంలోకి చక్కాపోయింది లక్ష్మి. తండ్రీ కూతుళ్ళు ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. కూతురి పెదవులపై వెలసిన సన్నని చిరునవ్వు చెరిగిపోకుండా వుండాలని కోరుకున్నారా క్షణంలో.

***

శాస్త్రిగారు, ఫుల్ సూట్‌లో వున్న నీలకంఠం - రానే వచ్చారు. పరిచయాలై అంతా కాఫీలు తాగుతూ కూర్చున్నారు. నీలకంఠం మటుకు శారద మీది నుంచి కళ్ళు మళ్ళించుకోలేకపోతున్నాడు. "శారదా, ఎం.ఏ. ఎం.ఫిల్. చాలా తెలివైనవాడు" పరిచయం చేశారు శాస్త్రిగారు.

'వారి తలితండ్రులు రాలేదేం శాస్త్రీ' రావుగారు అడిగారు.

'ఎన్ ఆర్ ఐ సంబంధం కదా, అమ్మాయి, అబ్బాయి అలా బయటికి వెళ్ళి...' శారద చూపులకాయన గొంతు అక్కడే ఆగిపోయింది.

'మిస్టర్ నీలకంఠం గ్లాడ్ టు మీట్‌యు' అంది చేతులు జోడిస్తూ. చాపిన చేయి వెనక్కి లాక్కున్నాడు నీలకంఠం. అతని అరచేతులు చెమట్లు పడు తున్నాయి.

"మీరేం చేద్దామనుకుంటున్నారండీ. నన్ను మీరు అడగవచ్చు. కాని యీ శాస్త్రి అందులో అన్నీ చెప్పి వుంటారు." అంది నవ్వుతూ.

"నేను పి.హెచ్.డి. చేస్తాను. తరువాత...."

అతన్ని మాట్లాడనివ్వకుండా శాస్త్రి అందుకుంటూ.

అబ్బాయి తెలివైనవాడు శారదా -

"చెప్పారు కదా అంకుల్. అది పెట్టి ఏం చేయా లనుకొంటున్నారో తెలియాలి కదా?" అంది శారద.

'మీ పెళ్ళయి నువ్వు తీసుకెళ్ళేదాకా ఇక్కడ అ.భ.స.లో ఉద్యోగం యిస్తామన్నారు. అధ్యక్షులూ చాలా శాస్త్ర సంప్రదాయాలూ గట్రా తెలిసిన వారు రావుగారు. కంప్యూటర్...

అంకుల్!నీలకంఠంగారిని మాట్లాడనివ్వరేం?"

''శాస్త్రిగారు చెప్పేస్తున్నారుగా. నాకు చెప్పడానికేం లేదు శారదగారు."

నవ్వింది శారద.

"అలా అంటే ఎలా?... ఇంతకీ మీ సబ్జెక్ట్ చెప్పనేలేదు. నాన్న డిగ్రీ చూస్తున్నారు. శాస్త్రి అంకుల్ ఉద్యోగం వస్తుందా లేదా చూస్తున్నారు.

నవ్వింది.

"ఎం.ఏ. చేశాను. జ్యోతిష్యంలో సాముద్రిక శాస్త్రం క్షుణ్ణంగా చేశాను."

"గుడ్. మా దేశంలో చేయికి ఐదు డాలర్లు యిచ్చినా - మీకు నాకంటే ఎక్కువ రాబడి వస్తుంది సార్. మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీరు వెబ్‌సైట్ పెట్టి - దిన వార మాస ఫలాలు చెప్తే...

"అమ్మా నేనూ విన్నాను - అక్కడ బాగా గిరాకీ వుందని... అందుకే ధైర్యంచేసి."

"అంకుల్. బాధపడకండి. హాయిగా నోములూ, వ్రతాలూ చక్కగా వచ్చిన అమ్మాయిని చూడండి. ఇద్దరూ సుఖపడతారు. నాలాంటి దానికిది సరిపడదు..." సూటిగా చెప్పింది శారద.

అవాక్కయిపోయారు శారద తల్లీ, శాస్త్రి. కాని. రావుగారి మనస్సెంతో తేలికపడ్డట్టయింది! *